



సోమవారం 7 జూలై 2025 పేజీలు : 10

# వెలగని వీధి దీపాలు కష్టకాలంలో గ్రామ ప్రజలు




**, తొగుట జూలై 06 (ప్రజా జ్యోతి ):**సిద్దిపేట జిల్లా తొగుట మండలం చందాపూర్ గ్రామంలో 7వ వార్డ్ లో గత మూడు నెలల నుంచి విద్యుత్ విధి దీపాలు వెలగడం లేదు వీధి దీపాలు వెలుగక పోవడంతో రాత్రి సమయంలో బయటకు రావాలంటే భయంగా ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విది దీపాలు వెలిగేలా గ్రామ పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా నగర సంకీర్తన



చేర్యాల పట్టణంలో నగర సంకీర్తన భక్త సమాజము తృతీయ వార్షికోత్సము వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏకాదశికి భక్తులు సామూహిక నామ సంకీర్తన నిర్వహిస్తున్నారు. ఏకాదశి వేకువ జామునే భక్తులంతా ఒక్కచోటుకు చేరుకొని చేర్యాల పురవీధుల గుండా భక్తిభావంతో నగర సంకీర్తన కోసం బయలుదేరుతారు . హరేరామ హరేరామ రామరామ హరేహరే హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే అనే మహామంత్రాన్ని ఆలపిస్తూ తాళాలతో

# ధాన్యం ఉందా.. లేదా?



మెదక్, హవేలిఘనపూర్: రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ అధికారులు.. మిల్లర్లకు కేటాయిస్తారు. క్వింటా ధాన్యానికి 67 కిలోల బియ్యం భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కి తిరిగి ఇవ్వడమే కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్). కానీ జిల్లాలో గతేడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ ఇవ్వడంలో గడువు ముగిసినా లక్ష్యం పూర్తికాలేదు. దీంతో మరింత గడువు పెంచాలని మిల్లర్లు కోరడంతో, కేటాయించిన ధాన్యం ఉందా, లేదానని తెలుసుకునేందుకు భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేపట్టారు. మూడు రోజుల కిందట జిల్లాలో ఈ ప్రక్రియ మొదలైంది.

**గడువు పొడిగించాలని..**

2024-25 ఖరీఫ్‌లో సీఎంఆర్ ఇచ్చేందుకు 94 మిల్లులకు 2.67 లక్షల టన్నుల ధాన్యాన్ని కేటాయించారు. అయితే 1.78 మె.టన్నుల బియ్యం రావాల్సి ఉండగా, ఇంకా 66 వేలకు పైగా టన్నులు రావాల్సి ఉంది. ఆరు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తిచేయాలి. గత నెలలో గడువు ముగిసింది. 15 మంది మిల్లర్లు మాత్రమే శతశాతం పూర్తిచేశారు. ఇంకా 79 మంది మిల్లర్లు పూర్తి చేయాల్సి ఉంది. వారంతా గడువు పొడిగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**పక్కదారి పట్టిస్తున్నట్లు..**

మిల్లులకు కేటాయించిన ధాన్యాన్ని మిల్లర్లు పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వడ్లను నేరుగా లేదంటే బియ్యంగా మార్చి అమ్మిన ఘటనలు గతంలో జరిగాయి. దీంతో 2024-25లో కేటాయించిన ధాన్యం, సీఎంఆర్ ఎంత పూర్తి చేశారు, ఇంకా ఎంత ఇవ్వాలి.. సంబంధిత ధాన్యం ఉందా, లేదా అని తేల్చేందుకు ఎఫ్‌సీఐ అధికారులు తనిఖీ చేపట్టారు. రెండు బృందాలు జిల్లాలోని పలు మిల్లులను తనిఖీ చేస్తున్నాయి. మరో వైపు 2023-24 రబీకి సంబంధించి 92.99 శాతం సీఎంఆర్ పూర్తయింది. మరో 35 మిల్లుల నుంచి బియ్యం అందాల్సి ఉంది. ఈనెల 27 వరకు గడువు విధించారు.

**బ్యాంకు గ్యారంటీకి తాత్సారం..**

పౌరసరఫరాల సంస్థ మిల్లులకు సీఎంఆర్ నిమిత్తం సీజన్లలో ధాన్యం కేటాయిస్తుంది. సకాలంలో ప్రక్రియ పూర్తిచేయకపోవడం, అక్రమాలకు పాల్పడటంతో ప్రభుత్వం 2024-25 ఖరీఫ్ నుంచి బ్యాంకు గ్యారంటీని తప్పనిసరి చేసింది.

# మానవత్వం చాటుకున్నారు

**తొగుట జూలై 06 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ 2009 ఎస్ఐ బ్యాచ్ అధికారులు అందరు కలిసి జనవరి 26న రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎస్ఐ అశోక్, బ్యాచ్ మెంట్ కు 26 లక్షల రూపాయలు, బ్లెస్సన్ జీవన్, కానిస్టేబుల్ కు 5 లక్షల రూపాయలు అందజేసి మానవత్వాన్ని చాటారు. తొగుట సిఐ లతీఫ్ తెలిపిన వివరాల ప్రకారం 2009 ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఎస్ఐ బ్యాచ్ మెంట్స్ ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసుకుని ఎవరైనా వారి బ్యాచ్ మెంట్స్ ఆపదలో ఉన్న అనారోగ్యంగా ఉన్న లేదా వివిధ కారణాలతో చనిపోయిన వారి కుటుంబాలకు అండగా నిలవడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా జనవరి 26 కోదాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బ్యాచ్ మెంట్ అశోక్, మరణించడం జరిగింది. ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 26 లక్షల రూపాయలు అందజేశారు. అతనితో పాటు మరణించిన కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్, కుటుంబ సభ్యులను పరామర్శించి కు 5 లక్షల రూపాయలు అందజేసి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చి మానవత్వాన్ని చాటారు.




# ఘనంగా నగర సంకీర్తన

- తృతీయ వార్షికోత్సవం సందర్భంగా బైక్ ర్యాలీ

**చేర్యాల జూలై6(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణంలో నగర సంకీర్తన భక్త సమాజము తృతీయ వార్షికోత్సము వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏకాదశికి భక్తులు సామూహిక నామ సంకీర్తన నిర్వహిస్తున్నారు. ఏకాదశి వేకువ జామునే భక్తులంతా ఒక్కచోటుకు చేరుకొని చేర్యాల పురవీధుల గుండా భక్తిభావంతో నగర సంకీర్తన కోసం బయలుదేరుతారు . హరేరామ హరేరామ రామరామ హరేహరే హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే అనే మహామంత్రాన్ని ఆలపిస్తూ తాళాలతో ,చప్పట్లతో భజన చేసుకుంటూ ముందుకు సాగుతారు. ఇలా ఏర్పడిన నగర సంకీర్తన భక్త సమాజం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం రోజు అభయాంజనేయ స్వామి దేవాలయం నుండి పాండురంగాశ్రమం, మార్కూకు వరకు భక్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.oooo



## సిగాచి ఇండస్ట్రీస్ పేలుడు ఘటనలో 41కి చేరిన మృతులు..

## ఇంకా దొరకని 9 మంది ఆచూకీ

సంగారెడ్డి: పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఇండస్ట్రీస్ పేలుడు ఘటనలో మరొకరు చనిపోయారు. పటాన్‌చెరు ధృవ దవాఖానలో చికిత్స పొందుతున్న జితేందర్ అనే కార్మికుడు మృతిచెందారు. దీంతో మృతుల సంఖ్య 41కి చేరింది. ఈ ఘటనలో మరో తొమ్మిది మంది ఆచూకీ తెలియాల్సి ఉన్నది. పేలుడు ధాటికి కార్మికుల శరీర భాగాలు ఛిద్రమై పరిశ్రమలోని యంత్రాలకు అతుక్కుపోయాయి. దీంతో తమవారి ఆచూకీ కోసం కార్మికుల కుటుంబ సభ్యులు సిగాచీ ఇండస్ట్రీస్ వద్ద పడిగాలు గాస్తున్నారు. ప్రమాదం సంభవించి ఏడు రోజులైనా కార్మికులను గుర్తించడంలో ఎలాంటి పురోగతి లేదంటూ కార్మిక సంఘాలు ఆందోళనకు దిగాయి. ప్రమాద స్థలాన్ని పరిశీలించడానికి వెళ్తున్న కార్మిక సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. కాగా, సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి ధృవ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న 9 మందిలో ఇప్పటికే ముగ్గురు మృతిచెందారు. మిగిలిన ఆరుగురిలో ముగ్గురు 40 నుంచి 80 శాతానికిపైగా కాలిన గాయాలతో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**చేర్యాల,జూలై 6 (ప్రజాజ్యోతి):** చేర్యాల మండలంలోని నాగపురి గ్రామంలో గుస్క రవి(42) ఆదివారం అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న నాగపురి బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు మృతుడి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల నిమిత్తం 12,500 రూపాయల ఆర్థికసాయన్ని నాగపురి బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ తరుపున మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## ఆర్థిక సహాయం అందజేత



**జగదేవపూర్: జూలై 06(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలో గొల్లపల్లి గ్రామానికి చెందిన చిప్ప లచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి సహకారంతో ఆదివారం మాజీ యం పి టి సి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో మృతిరాలి కుటుంబం పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బాలరాజు రెడ్డి, సబ్బన్ రాజు, నాయకులు చిప్ప నరేందర్, నర్సింహా రెడ్డి, తెడ్డు ప్రకాష్ పాల్గొన్నారు.


## మాజీ ఎంపీటీసీ శ్రీధర్ కు అంబాల పరామర్శ



**చేర్యాల,జూలై 6(ప్రజాజ్యోతి):ఆకునూర్** మాజీ ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్ తల్లి సుంకరి నర్సవ్వ (70) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్ ఆదివారం శ్రీధర్ నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు ఆకుల గిరిధర్ గౌడ్,తాళ్లపల్లి మహేందర్ గౌడ్, తాళ్లపల్లి శేఖర్ గౌడ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## వెలగని వీధి దీపాలు కష్టకాలంలో గ్రామ ప్రజలు

**, తొగుట జూలై 06 (ప్రజా జ్యోతి ):** సిద్దిపేట జిల్లా తొగుట మండలం చందాపూర్ గ్రామంలో 7వ వార్డ్ లో గత మూడు నెలల నుంచి విద్యుత్ వీధి దీపాలు వెలగడం లేదు వీధి దీపాలు వెలుగక పోవడంతో రాత్రి సమయంలో బయటకు రావాలంటే భయంగా ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విది దీపాలు వెలిగేలా గ్రామ పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# పని గంటలను 10 గంటలకు పెంచుతూ

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన, జీవో కాపీ దగ్ధం




**జహీరాబాద్, జూలై 06( ప్రజా జ్యోతి న్యూస్ )** ప్రస్తుతం ఉన్న రోజుకి 8గంటల పని విధానాన్ని మారుస్తూ 10 గంటలకు పెంచుతూ నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో 282 ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో శ్రామిక్ భవన్ నుండి బస్టాండ్ వరకు నిరసన భారీ నిరసన ర్యాలీ చేపట్టి జిఓ కాపీలని దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మహిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని చెబుతూ కార్మికులను రొడ్ల పాలు చేస్తూ, వారికి వ్యతిరేకమైన పని గంటల పెంపు గోను తీసుకు వచ్చిందని, ఈ జీవో యాజమాన్యాలు తమ దోపిడినీ మరింత పెంచుకోవడానికి ఇచ్చిన ఆయుధంగా పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి మంగళం పాడినట్లు అయిందన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజు బీజేపీ నీ దాని విధానాలకు తాము వ్యతిరేకమని చెప్తూనే బీజేపీ తెచ్చిన లేబర్ కోడ్ లలో పేర్కొన్న అంశాలను చాప కింద నీరులా ఇక్కడ అమలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు. మరో వైపు ఈ జీవోలో రోజుకు నాలుగు గంటల తర్వాత ఇచ్చే రెస్టు టైమును గంట నుండి అరగంటకు తగ్గించడం, లంచ్ బ్రేక్ ను 4 గంటలకు బదులుగా 6 గంటలకు పెంచడం దుర్మార్గమన్నారు. కార్మిక వ్యతిరేకమైన ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలోలో కార్మికుల ఆగ్రహానికి గురి కావల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ వివిధ యూనియన్ల ప్రధాన కార్యదర్శులు, నాయకులు కనకారెడ్డి, రవి, సందీప్ రెడ్డి, వంశీ, నరేష్, మోహన్, ఉమా, తదితరులున్నారు.

# పేద విద్యార్థుల చదువులకు అండగా భవసర్ క్షత్రియ సమాజ్

-క్షత్రియ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ జోల్కర్



**అందోలు, జూలై 06, (ప్రజాజ్యోతి):** పేద విద్యార్థుల చదువులకు అండగా భవసర్ క్షత్రియ సమాజ్ నిలుస్తుందని క్షత్రియ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ జోల్కర్ అన్నారు. అందోల్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం పేద విద్యార్థులకు స్కూలు బ్యాగులు, పెన్నుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ జోల్కర్ హాజరై ప్రసంగించారు. క్షత్రియ సమాజ్ పేద విద్యార్థులకు వారి చదువుకు అవసరమైన సదుపాయాలు కల్పించుటలో ముందుంటుందని అన్నారు. ఉన్నత చదువులు చదవాలనే పేద విద్యార్థులకు తగిన ప్రోత్సహం కల్పిస్తే మంచిగా రానిస్తారని, ఆ దిశగా భవసర్ క్షత్రియ సమాజ్ కృషి చేస్తుందని అన్నారు. క్షత్రియ సమాజ్ రాష్ట్ర నాయకుల చేతుల మీదుగా పేద విద్యార్థులకు కావలసిన బ్యాగులు, పెన్నులు పంపిణీ మహేష్కర్ సుమన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ జోల్కర్ ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో భవసర్ క్షత్రియ సమాజ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్కర్ పెంటోజి రావు, పటాల సుభాష్, తాన్లే విట్టల్, పటాల వెంకటేష్, పతంగి అశోక్, ప్రభు శంకర్, సంతోష్, తాన్లె శ్రీనివాస్, పతంగి సుభాష్, తాన్లే శంకర్, ప్రవీణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 6** ఆదివారం వెల్దుర్తి మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ పట్ల ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించుకునేలా అంకితభావంతో పని చేయాలని ఆయన అన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.అటెండెన్స్ రిజిస్టర్, ఓ. పి రిజిస్టర్ ని పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హాస్పటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బంది ని ఆదేశించారు. ప్రసవాల సంఖ్య పెంచాలని డాక్టర్లకు సూచించారు. సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీరామ మందిరంలో భక్తిశ్రద్ధలతో ఏకాదశి పర్వదినం నిర్వహించిన శ్రీరామ భక్తులు



**కల్హే ర్.6. జూలై ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని కల్హే ర్ మండల కేంద్రంలోని శ్రీరామ మందిరములో భక్తిశ్రద్ధలతో భక్తుల ఏకాగ్రత మధ్య ఏకాదశి పర్వదినాన్ని స అత్యంత వైభోవితముగా శ్రీ సీతా రామచేంద్ర స్వామి వారికీ పూజా సేవా కార్యక్రమములు నిర్వహించడము జరుగుతుంది అదేవిందంగా సాయంత్రము భజన మరియు హారతి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమములు నిర్వహించబడుతుంది కావున అందరు సకాలములో విచ్చేసి ఏకాదశి దివ్య ఆశీస్సులను శ్రీరామ చంద్రుస్వామి ఆశీషులు అశేష మహా జన పుణ్యాత్మ భక్తులు దీవెనలు పొందాలని సుఖ సంతోషాలతో సుభిక్షమైన పాడిపంటలతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామివారితో కోరుకుంటున్నారు ప్రజలు

## బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జులై 6** మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల నుండి గ్రామానికి చెందిన విద్యార్థిని జి భావన బాసరలోని త్రిపుల్ ఐటికి ఎంపికయ్యారని, మండల విద్యాధికారి ఏ యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు భావన ను అభినందించారు.వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భావన పదవ తరగతి పరీక్షల లో మండల స్థాయిలో 564 మార్కులతో ప్రథమ స్థానం పొందిదని, తను మంచిగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉపాధ్యాయ బృందం తెలియజేశారు.త్రిపుల్ ఐటీకి ఎంపిక కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. వారంతా పాఠశాల ఉపాధ్యాయులకు కృతజతలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**జగదేవపూర్: జూలై 06(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలో వట్టిపల్లి గ్రామానికి చెందిన ఎర్రవల్లి కరుణాకర్ ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరు అయింది. ఆదివారం స్థానిక కాంగ్రెస్ నేతలు బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు రూ. 60 వేలను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు రాజేంద్రరెడ్డి, వెంకట్ రాంరెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రావణ్, మునీర్, అమరెందర్రెడ్డి, బాలరాజు, కరుణాకర్, సూరి, శ్రీకాంత్, సాయిలు మొదలైనవారు పాల్గొన్నారు.

# మన్నే కుల సంఘం తొగుట మండల అధ్యక్షుడుగా కల్లెపు భాను చందర్

**తొగుట జూలై 06( ప్రజా జ్యోతి):**మండల మన్నే కుల సంఘం కార్యవర్గాన్ని రాష్ట్ర కార్యదర్శి అచ్చంగారి వెంకటేష్ ఆధ్వర్యం లో ఎన్నుకోవడం జరిగింది.తొగుట మండల కమిటీ అధ్యక్షలుగా కల్లెపు భాను చందర్,గౌరవ అధ్యక్షులు కల్లెపు నర్సయ్య ఉపాధ్యాక్షులు కల్లెపు రాజు ప్రధాన కార్యదర్శి కల్లెపు బాస్కర్,సంయుక్త కార్యదర్శి కల్లెపు నవీన్ కోశాదికారి కల్లెపు చంద్రశేఖర్ యువజన నాయకులు కల్లెపు కుమార్ ,కల్లెపు బాను ప్రసాద్,కల్లెపు కుమార్ సలహదారులు కల్లెపు సత్తయ్య, కల్లెపు బాల్ రాజు ప్రచార కార్యదర్శి కల్లెపు రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే వెంకట్రావుపేట్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గా కల్లెపు నరేష్,ఉపాధ్యక్షుడు కల్లెపు రాజు,ప్రధాన కార్యదర్శి కల్లెపు స్వామి,సంయుక్త కార్యదర్శి కల్లెపు లక్ష్మీనర్సయ్య, సలహా దారులు కల్లెపు యాదగిరి,కల్లెపు భూపతి,కల్లెపు రమేష్ ప్రచార కార్యదర్శి కల్లెపు నవీన్ లను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు మన్నే సుధాకర్ మాట్లాడుతూ మన్నే కులస్తులు ప్రభుత్వ ఉద్యోగాలు ప్రభుత్వ పతకాలు పొందడం లో వెనుకబడి ఉన్నారని వారికి ప్రత్యేక గ్రూప్ ఏర్పాటు చేయాలని వర్గీకరణ కోసం ఏర్పాటు చేసిన షమీమ్ అక్తర్ కమిషన్ కు మన్నే కులస్తులు చేసిన విజ్ఞప్తితో వారిని గ్రూప్ ఏ లో చేర్చడం హర్షించ దగ్గ విషయం అని అన్నారు. ఇంతకు ముందు అవగాహన రాహిత్యం తో ఇతర కులం పేరుతో



కుల ధృవీకరణ పత్రాలు తీసుకోవడం జరిగింది అని ఇప్పటి నుండి మన్నే కులం పేరుతోనే కుల ధ్రువీకరణ పత్రాలను తీసుకోవాలని సూచించారు. ఉమ్మడి మెదక్,నిజామాబాద్ జిల్లాలో మాత్రమే మన్నే కులస్తులు విస్తరించి ఉన్నారని రాష్ట్ర స్థాయి ఉద్యోగాల్లో ,విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు మంచి అవకాశం లభిస్తుందని అన్నారు. కలెక్టర్ లు,ఆర్డీవోలు ఏంఆర్వో లతో మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మన్నే కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్రనాయకులు బిక్షపతి, మార్కుక్ మండల అధ్యక్షుడు ర్యాకం రమేష్, నాయకులు బాబు, తదితరులు పాల్గొన్నారు

# సైనికుల అసోసియేషన్ సమావేశం

రిటైర్డ్ ఆర్మీ జవాన్ చంద్రం

**రాయపోల్ జులై 6 ప్రజా జ్యోతి** జిల్లా ఎక్స్ సర్వీస్ మెయిన్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షులు బందెల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా వాస్తవ్యులు శ్రీ గిరి శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ అసోసియేషన్, తెలంగాణ హాజరు అయ్యి అసోసియేషన్ బలోపేతానికి అలాగే తెలంగాణలో తాజా మాజీ సైనికులకు సంబంధించిన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చొరవ తీసుకుంటా అని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే అధ్యక్షులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అసోసియేషన్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు సభ్యత్వం, మండల ఇంచార్జీల నియామకం, జిల్లాలో అసోసియేషన్ ఆఫీసు కోసం ల్యాండ్ మరియు నిధుల కేటాయింపుకు సంబంధించి నిర్ణయాల తీసుకోవడం జరిగింది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎక్స్ సర్వీస్ మెన్ మరియు



సర్వీస్ మెన్ పిల్లలకు సంబంధించి స్థానికత విషయంలో జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు గూడూరు మల్లికార్జున్, సెక్రటరీ నీల చంద్రం, జాయింట్ సెక్రెటరీ స్కైలాబ్ రెడ్డి, ట్రెజరర్ దాసరిపల్ల జోజి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ నల్ల రామ్ రెడ్డి, కొత్త అమరేందర్ రెడ్డి మరియు సలహాదారులు వెంకటరమణ రెడ్డి, సురేష్ రెడ్డి, మండల ఇన్చార్జి లు చిల్పూరి వెంకట్ రెడ్డి, సలీమ్, సురేందర్ రెడ్డి, అశోక్ మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మృతురాలి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సహాయం

జగదేవ్ పూర్ : జూలై 06(ప్రజాజ్యోతి)మండల కేంద్రమైన జగదేవ్ పూర్ లో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం రాచకొండ నరసమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న జగదేవపూర్ మండల రజక సంఘం నాయకులు గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి జగదేవ్ పూర్ మండల రజక సంఘం రజకుల సమస్యలు పరిష్కరిస్తూ మరోవైపు ఆపద సమయంలో ఆర్థికంగా ఆదుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ క్రమంలో జగదేవ్ పూర్ మండల రజక సంఘం



నాయకులు చేస్తున్న సేవా కార్యక్రమాలు రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాచకొండ యాదగిరి రాచకొండ సీతయ్య అక్కారం నర్సింలు రాచకొండ బాల్ నరసయ్య రాచకొండ రాములు రాచకొండ శీను జాంగిర్ రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## లి ఖేడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విద్యా చరణ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన.

నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ బృందం



**కల్హే ర్/నారాయణఖేడ్. 6..జూలై. ట(ప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో ఎస్ఐ కార్యాలయంలో ఆదివారం స్థానిక ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ వై.పండరి, రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ గౌస్ చిస్తీ,జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా, జిల్లా చైర్మన్ బి అఖిల్, నాగల్గిద్ది మండల అధ్యక్షులు వినోద్ కూమార్, న్యాక్కల్ మండల అధ్యక్షులు నవీన్, ఖేడ్ సీనియర్ జర్నలిస్టు విఠల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బైండ్ల కృష్ణ మాట్లాడుతూ.... స్థానిక ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి రెడ్డి తో పలు అంశాలపై నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతి గ్రామంలో బాల్యవివాహాలు పై, శాంతిభద్రతలపై, సైబర్ క్రైమ్ పై పోలీస్ నూతన చట్టం పై అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీరామ మందిరంలో భక్తిశ్రద్ధలతో ఏకాదశి పర్వదినం నిర్వహించిన శ్రీరామ భక్తులు



**కల్హే ర్.6. జూలై ప్రజాజ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని కల్హే ర్ మండల కేంద్రంలోని శ్రీరామ మందిరములో భక్తిశ్రద్ధలతో భక్తుల ఏకాగ్రత మధ్య ఏకాదశి పర్వదినాన్ని స అత్యంత వైభోవితముగా శ్రీ సీతా రామచేంద్ర స్వామి వారికీ పూజా సేవా కార్యక్రమములు నిర్వహించడము జరుగుతుంది అదేవిందంగా సాయంత్రము భజన మరియు హారతి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమములు నిర్వహించబడుతుంది కావున అందరు సకాలములో విచ్చేసి ఏకాదశి దివ్య ఆశీస్సులను శ్రీరామ చంద్రుస్వామి ఆశీషులు అశేష మహా జన పుణ్యాత్మ భక్తులు దీవెనలు పొందాలని సుఖ సంతోషాలతో సుభిక్షమైన పాడిపంటలతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామివారితో కోరుకుంటున్నారు ప్రజలు